# అనాథ

• ముప్పవరపు సుబ్రహ్మణ్యం •

## గట్టు నేలంతా బురద, బురదగా ఉంది ఆ బురదలో నడుస్తున్నాడు రామిరెడ్డి. ప్రక్కనే గోదారి.

మనిషి లోపలి క్రోధానికి ప్రతిబింబంలా ఉంది. రామిరెడ్డి మనస్సులో దొర్లుతున్న కోపంలా ఆకాశంలో కమ్ముతున్న కారు మేఘంలా గోదారిలో అలలు నురగులు గ్రక్కుతూ గట్టుకేసి పోర్లుకోస్తున్నాయి.

"గోదారి పొంగుతూంది" గొణుక్కున్నాడు రామిరెడ్డి.

జారుతున్న నేలపై అడుగు బలంగా పడుతూంది.

నడుస్తున్న వాడల్లా హఠాత్తుగా ఆగి 'ఛావండి' అంటూ అరిచాడు. "అందరూ కట్టగట్టుకు ఛావండి" తిరిగి అరిచాడు గట్టిగా.

కీచుబోయింది గొంతు. గాలి హోరులో అరుపులు కలిసి పోయాయి.

తిరిగి కొంతదూరం నడిచి ఆయాసంతోనో, ఆలోచనతోనో ఆగిపోయాడు. చుట్టూ పరిసరాలని పరిశీలనగా చూసాడు. తాటి చెట్టు ఎత్తున్న గోదారి గట్టు మీద గాలి తాకిడికి సన్నగా కదులుతున్న కొబ్బరి మొవ్వులా ఉన్నాడు రామిరెడ్డి. ఒక ప్రక్క నిండుగా సంధ్య ఎరుపుతో, వెడెక్కిన మెరపుతో వెర్రెత్తి పోతున గోదారి. రెండోవైపు కోటి ఆశలతో, కొత్త సిగ్గులతో పసి, పసిగా, పచ్చగా మెరిసి పోతున్న వరిపైరు.

కనుచూపు మేరా భూదేవి పచ్చకోక కట్టి పరవశంగా పవళించినట్లుంది.

మనిషి భుక్తికై స్వేదంతో రంగరించి వేసిన అద్దకపు పనితనం పచ్చగా మెరుస్తుంటే రామిరెడ్డి రైతు మనస్సు భగ్గున మండింది.

అంతా సంతోషంగా వున్నట్లుంది.

తనకే దుఃఖం ఉట్టికట్టి నెత్తిన వ్రేళాడుతున్నట్లు.

అంతా కళకళలతో మైమరచి పోతున్నట్లు.

తనకే వట్టిపోయిన పాడి ఆవులా మనస్సు మూగగా.

ఎందుకో... ఎందుకా

తనకు అందని స్వర్గాన్ని చూసి

అందకుండా అనాథని చేసిన జనాలని చూసి

కామందు రామిరెడ్డి కట్టు బట్టలతో మిగిలాడు.


కొట్టుకుపోతున్న ఎండుకంపలో చిక్కుకున్న కళేబరాన్ని చూసి కలకలంగా అరుస్తూ లేచాయి చుట్టూ కాకులు. ఎందుకోగానీ, ఆస్తి తగాదాల్లో రహస్యంగా హతమారిన కన్న తండ్రి పెట్టిన పిండం జ్ఞాపకం వచ్చింది. కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. ఆలోచనలకి ఆర్ద్రత తోడయి, సిగ్గుతోనో లేక నిస్సహాయతతోనో మొహం ఎర్రబారింది.

నాన్నా అన్నాడు జాలిగా.

గొంతుకలోకి గుండే జారి పడినట్లుంది. ఎవరిదో ఆర్తనాదం ఆ పిలుపులో కలిసి ప్రతిధ్వనించినట్లుంది. బహుశా...

చితికి పోయిన సంసారాన్ని చూసి చెదిరిన మనస్సుతో ఎవడి చేతికో చిక్కి ఏ పాడు కొంపల, నిశీధి, నిగూఢ రాక్షసుల, రహస్య కదలికల ఆహుతికి సమిధ అవుతూన్న కూతురు అయి ఉండవచ్చు లేక...

పెంపుడు తల్లి తండ్రి ఉంచుకున్నదయినా కల్లంలో అరకదున్నడం దగ్గరి నుండి, కవ్వంతో



కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

●●●

చిలికిన వెన్నతో గోరు ముద్దలు తినిపించి, ఊడ్చిన ధాన్యధనంతో తన భుజాన కండువా సర్ది కామందుని చేసి, చివరకి కటిక నేలపై కడివెడు మెతుకుల కోసం కలవరిస్తూ...

**ఆస్థి తగాదాల్లో రహస్యంగా హత మార్చిన కన్న తండ్రికి పెట్టిన పిండం జ్ఞాపకం వచ్చింది**



అన్నట్లు ఆత్మలకు భాష రాదుకదా....

డొక్కలు ఎండి, దగ్గుతో ఉక్కిరి, బిక్కిరి అవుతూ కుక్కిమంచంలో చలిగాలికి వణికే ఒకే పక్క బంధం, సంసారబంధం చివరి క్షణాలని దగ్గరగా ఉండి వీక్షించే ధైర్యం, ఆ పరిస్థితిని ఎదురించలేని రామిరెడ్డి తనలోని సంఘర్షణని తట్టుకోలేక ఏదో పారేసుకున్నది వెతికి పట్టుకు పోదామన్నట్లు అక్కడికి వచ్చాడు.

ఏముందీ అక్కడ

ఆకాశం మేఘావృతమై వుంది.

గాలి జాలిగా స్పృశిస్తూంది రామిరెడ్డిని.

నదికి దూరాన, ఊరంతా నిశ్చింతగా ఉంది. బీడుభూములతో బక్క చిక్కిన బీద దేవతకి ఈ వర్షపుధారలు, అమృతపుధారలై, నదీ ప్రవాహం పాల సముద్రపు పరవళ్ళుగా పరవశాన్ని కలుగజేస్తున్నట్లున్నాయి.

చుట్టూ నరపురుగులేదు.

చితుకుల పొయ్యి మీద కాగుతున్న గంజి నీళ్ళని పరమాణ్ణంలా పొగగాలిలో సువాసనలని వెదుకుతూ సుఖాశీనులైపోయారో ఏమిటో...

ఏమైతేనేం నాలుగేళ్ళ అనావృష్టికి, తెగుళ్ళకి ఇంకిపోయిన నీటి మడుగులా, నీటి బుడగలో బ్రహ్మాండం బ్రద్దలయినట్లు తన సంసారం బ్రద్దలయిన వైనం కళ్ళ ముందు తెరలు, తెరలుగా, తెరచుకున్న గాజుకనుల వెనుక నీలి నీడలను కదిలిస్తుంటే తనకు తెలియకుండానే చెంపల మీదికి కారిన కన్నీటిని తుడుచుకున్నాడు రామిరెడ్డి.

డబ్బు, భూమి, గొడ్డు, గోదా అన్నీ మాయం అయిపోయాయి.

తీరాలనుండి నిలదొక్కుకున్న వాళ్ళ చేతి 'ఓరి రామిగా' అని కూడా పిలిపించుకున్నాడు. కులం పనికి రాలేదు కూతుర్ని మాయ చేయడానికి. గుణం పనికి రాలేదు తల్లి కడుపు చల్లార్చడానికి, భార్యకి మందు, మాకు వేయడానికి.

ధరిత్రి పైకి హరితయుద్ధం చేయబోయే రైతుని చూసి చెరబట్టిన ప్రకృతి రామిరెడ్డి సుఖసంతోషాలనూ చెరిపేసి పోయింది. అలా ఎందరు రామిరెడ్డులో.

ఎవరి మీదా కసి. ఎవరి మీదా ద్వేషం. పరువు, ప్రతిష్ఠ మట్టి కొట్టుకుపోయి పిడుగు దెబ్బకి మాడిపోయిన మానులా ఉన్నాడతను. మనసు ఏమిటో ప్రేరేపిస్తూంది. ఈ వచ్చని సంతోషాన్ని కాజేయాలని, కదలికలలో విరిసే ఆనందాన్ని కొల్లగొట్టి, ముష్టిదానిలా, దిక్కు

## 'ఆదిత్య' మానవత్వం

'ఆదిత్యపంచోలి మంచినటుడు కాలేక పోవటానికి భగవంతుడు అన్యాయం చేశాడేమోననిపిస్తుంది. అతనిలో మంచితనం, మానవత్వం బాగా వున్నాయి. ఒకసారి అతను తన భార్యతో కలిసి ఒక డాక్టరు దగ్గరకు వెళ్ళాడు. అక్కడ ఒక స్త్రీ డాక్టరు రాసిన బిల్లు చూసి భరించలేక ఏడుస్తూ బయటకు వెళ్ళటం ఆదిత్య



చూసిఆమె దగ్గరకు వెళ్ళి కొంత సొమ్ము ఇచ్చి ''ఇంకా అవసరమయితే నా భార్యను అడిగి తీసుకో'' అని తన అడ్రస్ ఇచ్చాడు.

## పెళ్ళి ఆలోచన లేదు

'రాహుల్ రాయ్' 'పూజాభట్'ను పెళ్ళి చేసుకోబోతున్నాడన్న వార్తగురించి అతనిని అడిగితే ''మూడు, నాలుగు సంవత్సరాల దాకా పెళ్ళి ఆలోచనను నా దగ్గరకు రానీను. నేను పెరఫెక్ట్ బాచ్‌లర్‌ని. ఈ మధ్య నేను ఒంటరిగా ఫీల్ అవుతున్నాను. మోడల్ రాబెల్ రుబెన్, నేను చివరిసారిగా ప్రేమించిన అమ్మాయి. పూజా భట్ నేనుమంచి ఫ్రెండ్స్. ఎప్పటికీ అలాగే వుంటాము. ఆమె వండర్ ఫుల్ గర్ల్'' అని చెప్పాడు.

లేక పడివున్న ఆలిని అక్కున చేర్చుకుని మృతసంజీవనిలా జీవం పోసుకోవాలని, తన ఒంటరి బ్రతుకు, తన అనాధ బ్రతుకులో ఖాళీ అయిన హృదయాన్ని తోడుతో పెనవేసుకోవాలన్న మానవ తపనతో ఏదో ఉన్మాదావస్థ రూపు దాల్చి రామిరెడ్డిని ముందుకు తోస్తుంది.

అవును ఈ పచ్చదనాన్నంతా కొల్లగొట్టాలి. ఒకచోట ఆగాడు. ఎదురుగా ఆశాదరహాసాలు విసిరే గోదారి వికటంగా ఉరకలు వేస్తూంది. శతకోటి హస్తాలతో ఆహ్వానిస్తుంది. రామిరెడ్డి వళ్ళంతా అంత చలిగాలిలో కూడా వెడెక్కింది. చైతన్యం స్వార్ధం రూపంలో ముందుకు తోయడంతో రెండు అడుగులు ముందుకు వేసి దగ్గరలో కనిపించిన పదునైన కట్టె పేడు అందుకున్నాడు. అక్కడ భూమికి గరిమనాభిలా, ఊరికి జన్మస్థానంలా, అవినాభావ

సాయం సంధ్య మనక వెలుతురులో ఆ వచ్చేది ఒక ఆడ మనిషిగా గుర్తించి గబగబా ఎదురెళ్ళాడు.

ఆ మనిషి దగ్గరయింది.

ఎవరూ? ప్రశ్నతో గొంతు వణికింది ఎందుకో...

బాబా ఊరిలోకి దారి ఎటండి. ఎదురు ప్రశ్నించింది. ఆమె.

ఏం పని?

పట్నం నుంచొస్తున్నానండి. రామిరెడ్డి అట. ఆయన కూతురు నిన్న విషజ్వరం వచ్చి చచ్చిపోయింది.

పెద్ద పెట్టున గాలి కెరటం రివ్వున వీచ్చింది.

కూతురు పోయింది. మానసికంగా ఎప్పుడో చనిపోయిన కూతురు ఇప్పుడు భౌతికంగీ కూడా బూడిద అయి పోయింది. ఏదో

**పరువు, ప్రతిష్ట మట్టి కొట్టుకుపోయి పిడుగు దెబ్బకి మాడిపోయిన మానులా ఉన్నాడతను**

సంబంధం ఐదడుగులే అన్నట్లు...

రామిరెడ్డికి తెలుసు. అక్కడ గట్టు క్రుంగి ఉంటుందని, గట్టిదయినా నేల తడిసిన దాని మీద పడి పోటులకే పువ్వులా విచ్చి, ఎదురుగా విశాల హరిత మైదానాలని చెరబట్టి జలధారని తన కబంధ హస్తాలతో సాగనంపుతుందని...

ఊహాపథంలో మెదిలింది.

నేలలో బలంగా కర్రపేడు గుచ్చాడు. తడిసన మట్టి పెళ్ళలుగా లేచింది.

తిరిగి గుచ్చాడు.

గోదారి హోరు పెడుతూంది. హర్షిస్తుందో, ఘోషిస్తూందో తెలీదు.

నుదుటిపై చెమట ధార కట్టింది.

దూరాన ఏదో అలకిడి...

నన్నటి పిల్లకాలువ పంటకాలువ అయింది.

గట్టిగా ఊపిరి పీలుస్తూ నిటారుగా లేచి నించున్నాడు.

దగ్గరగా ఏదో మెదిలి ఆ దుక్కికి ఉలిక్కిపడి చూసాడు.

ఎవరో వస్తున్నారు. ఆ బురద నేలలో ఆ నిస్సత్తువ ఆవరించి శరీరం పట్టుదప్పుతున్న భావన. కాళ్ళని పరుసుకుంటూ గోదారి నీరు, గండి పెద్దదయిందన్న మాట. సాలోచనగా క్రిందికి చూసాడు. తను అనాధ. ఎవరికీ చెందని వాడు. ఎదురుగా విశాలక్షేత్రం. ముక్కలు చెక్కలు అయినా దూరపు కొండలు నునుపుగా ఒకే రంగులో, మనిషిలోని భావాలు, రంగులూ వేరైనా మానసిక బంధంలా ఆ రైతు హృదయాన్ని ఆర్తిగా మూగగా చూస్తుంది. ఆ క్షేత్రంలో ఆడి, పాడి, తిని, పెరిగిదానికే ద్రోహం చేయడం ఎంత ద్రోహం, ఎంత స్వార్ధం. తనకి ఏముందని.

ఇంకా ఏం మిగిలిందని. ఆస్తులుండవచ్చు, పోవచ్చు. మనిషిగా తను, తన వాళ్ళు, అందరూ ఇవాళ ఉన్నా, లేకున్నా గాయపడిన ప్రకృతి మౌనంగా రోధిస్తూ తనని క్షమిస్తుందా. తనని మరిచిపోతుందా. భూమి తల్లి పుత్రుడా తను, చెరబట్టిన రాక్షసుడా.

ఒక్క ఉదుటున వెళ్ళి కరుగుతున్న మట్టి దోసిళ్ళతో జలధారని అడ్డుకట్టగా వేయసాగాడు.

ఓలమ్మో గండి కొట్టేసి నాదేటి బాబో... నేనేమి సేతును. నేలను బొయ్యేది నెత్తిన రుద్దుకున్నట్లు ఆ సచ్చేదాని మాట తీయలేక లగెట్టుకొచ్చినా బాబ్బాబు ఈ బిడ్డ నెత్తుకో బాబు. మీదావూరే గదా ఆడెవరి బిడ్డో ఆరే ఇచ్చేస్తావో ఆ గోదాట్లో ఇసిరి పోతావో నీ ఇష్టం.

ఇదుగో ఇక్కడ బెడుతున్నా అంటూ కొంత తడిలేని నేల మీద గుడ్డల్లో చుట్టిన పసిగుడ్డుని వదిలి వెర్రెత్తిన దానిలా ఆ గట్టు వెంట పరుగెత్తిపోయింది.

మేఘావృతమైన ఆకాశం వెలుతురును మింగేస్తూ దూరాన ఉరిమింది. జరిగినది రామిరెడ్డి మనసుకి ఎక్కలేదు. చేతులు యాంత్రిక వేగంతో పని చేసుకు పోతున్నాయి. దగ్గరలోని పెళ్ళలు లేపి దారి మూసాడు.

చివరికి ఎలాగయితేనేం గండిని నింపడానికి అయింది. నది సముద్రంలో కలిసినట్లు తన రక్తం వెదుక్కుంటూ తన కాళ్ళ దగ్గరికే వచ్చింది. ఎంత విధి వైపరీత్యం.

సంధ్య మసక బారినా ఆరని నెగడులా దూరాన పడమటి దిక్కు మినుక్కుమనే నక్షత్రం. నిశీధిలో ఆకాశం నిశ్శబ్దంగా విచ్చుకుంటుంటే, భూమి నిశ్చింతగా నిదురకు పక్రమిస్తూంది.

పసిబిడ్డ పెదవిపై పసిడి నవ్వు తొణికింది.

రామిరెడ్డికి తృప్తిగా ఉంది. శరీరం అంతా విద్యుత్తుపాకి ఇది నాది, ఇది నాది అని అణువు అణువు కలవరించి పోయినట్లు, నేను అనాథ కాను, నా ఆస్తి, నా జీవనం అన్నీ ఇదిగో, ఇదిగో అంటు చేతులెత్తి దిక్కులన్నింటా ప్రదర్శించినట్లు...

నేను అనాథను కాను... గొణిగాడు.

**మానసికంగా ఎప్పుడో చనిపోయిన కూతురు ఇప్పుడు భౌతికంగా కూడా బూడిద అయిపోయింది**

విశ్వ ప్రయత్నం చేసి విజయం సాధించాడు. గోదారి అసంతృప్తిగా ఘోషిస్తూనే వుంది. నిశ్చేష్టుడయి నిలబడి అక్కడ జరిగిన విధ్వంసాన్ని చూచి నిలువెల్లా వణికిపోయాడు రామిరెడ్డి. ఎంతలో ఎంత ఘోరం తప్పిపోయింది.

మనిషికి, మనిషికీ అంతరా లుండవచ్చునేమో గానీ ప్రకృతికీ, మనిషికీ అంతరా ఉండకూడదు. ప్రకృతి మనిషిని ఎంత నాశనం చేస్తుందో, మనిషి ప్రకృతిని అలాగే నాశనం చేయగలడు. సమతుల్యం అనేది ప్రకృతికే కాదు మనిషి రాగద్వేషాలకీ వర్తిస్తుంది.

పసిగుడ్డు చలికి వణికి చిన్నగా కదిలి మూలిగింది. స్పృహలోకి వచ్చిన రామిరెడ్డి తనని కమ్మిన మాయపొరలు చించుకుని, ఏదో అంతర్వాణి ప్రేరేపితుడయినట్లు వెళ్ళి క్రింద పడి వున్న బిడ్డని పొందికగా ఎత్తి గుత్తుగా గుండెలకి చేర్చుకున్నాడు. అలసిన గుండె, ఉద్వేగించే ఊపిరి నెమ్మదిగా, చల్లగా శాంతించినట్లు

అగాధము, నిగూఢములు అయిన జలరాశి అంతులేని ప్రవాహం ముంగిట సత్యంబోధపడింది రామిరెడ్డికి.

మనిషికి ఏమి ఉన్న లేకపోయినా జీవనప్రవంతి మటుకు ఎప్పటికీ జవసత్తువులతో ఉంటుంది.

అదే ఇన్నాళ్ళు, ఇన్నేళ్ళు మానవ సంబంధం ముసుగడకు సంబంధించిన రక్త సంబంధం. మనిషిలోని మానవత్వం బ్రతికి ఉన్నన్నాళ్లూ ఎవరూ అనాథులు కారు.

మంచులాంటి స్వచ్ఛత ఏదో మనస్సంతా ఆవరించగా, అడ మనిషి పారిపోయిన వైపు నుండి పరుగు, పరుగున, పలుగు, పారలతో వస్తున్న జనాలని చూసి రామిరెడ్డి పెదవులపై చిరునవ్వు మెరిసింది.

❀❀

**'మధుబాల' గా మారిని 'మాధురి'**

'మాధురీ దీక్షిత్'లో ఒకనాటి అందాల తార 'మధుబాల' పోలిక లుంటాయని అంటుంటారు.



త్వరలో ఆమె 'మధుబాల'గా కనిపించబోతోంది. ఆమె సెక్రటరీ రాకేష్ నాద్, ఆమెను హీరోయిన్‌గా తీసుకొని 'దిల్ తెరా ఆషిక్' చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. అందులో ఒకపాట మొత్తం ఆమెకు మధుబాల కాస్ట్యూమ్స్, మేకప్ వేయించి 'అనార్కలి' లోని మధుబాలగా మార్చేశాడట.